

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ఓటర్లకు ఇబ్బంది కలగొద్దు

## -అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



గొల్లకుంట తండాను సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

**షాద్‌నగర్ అక్టోబరు 15, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని వెలిజర్ల, బూర్గుల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వెలిజర్ల సమీప గ్రామమైన గొల్లకుంట తండా వాసులు గతంలో తమ తండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఎన్నికల సమయంలో మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని వారు తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ గొల్లకుంట తండాను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు.

## శోభాయమానంగా దుర్గామాత శోభయాత్ర

**ఆమనగల్లు, అక్టోబర్15, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ శివాలయదేవస్థానంలో దసరశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శాస్త్రోక్తతంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవిని మంగళ వారం సాయంత్రం అంగరంగ వైభవంగా శోభాయాత్రతో వెళ్ళి భక్తులు భక్తిశ్రద్దల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారులు చెరుకు శివకుమార్, చెరుకు అక్షయ్‌కు మార్‌ల ఆధ్వర్యంలో నవరాత్రి పూజలు ఘనంగా జరిగాయి. శోభాయాత్రలో మహిళలు, పురుషులు, పెద్దలు, పిల్లలు, యువత పెద్దసంఖ్యలో హాజరైనారు. సంప్రదాయమైన ఏకరూప దుస్తులు ధరించి మహిళలు మంగళహారతితో దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్నారు. దారి పొడవున మహిళల కోలా టాలు, బతుకమ్మ ఆటపాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిమజ్జన కార్యక్రమం సంధర్భంగా శివాలయం ఆవరణలో శ్రీదుర్గామాత ధరించిన వస్తుసామాగ్రీలకు వేలం పాట నిర్వహించారు. కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించింది. పురాతన శివాలయంలో మొదటిసారి శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగినట్లు ఆలయ పూజారులు చెరుకు శివకుమార్, చెరుకు అక్షయ్‌కుమార్‌లు తెలిపారు. కార్యక్రమంలో గాజుల తిరుపతయ్య, పురం రాఘవేందర్, కోట్ల వెంకటేశ్, గాజుల రమేశ్, ఏడెల్లి శివ, బండ మల్లేశ్, కండె సుమన్, గాజుల సురేష్, కేతాల్ శ్రీను, మురళీధర్, సృజన, కోట్ల సునీత, సుమలత, యాదమ్మ, యాదమ్మ, రాంచంద్రమ్మ, భాగ్యమ్మ, జయమ్మ, సరిత, సువర్ణ, తేజశ్రీ, పూజశ్రీ, గాజుల పద్మ, లలిత, సావిత్రి, భవాణి, తదితరులు ఉన్నారు.

## భూసేకరణలో అంతా అయోమయం

### -ఆధారాలతో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ అక్టోబరు 15, ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం పేదలకు అసైన్డ్ చేసిన పొలాలను తిరిగి తీసుకొని దానికి పరిహారంగా వారికి డబ్బు చెల్లిస్తుంది. గత ప్రభుత్వ హయాంలో ఇండస్ట్రియల్ పార్కు కోసం భూసేకరణ చేసిన అధికారులు నకిలీ రైతులకు పరిహారం అందించారు. ఈ వ్యవహారం షాద్‌నగర్ నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది. కొత్తూరు మండలం నుండి సిద్ధాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసం భూసేకరణలో అవకతవకలు జరిగాయని, భూమి ఒకరిది అయితే పరిహారం మరొకరికి ఇచ్చారని మంగళవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నెం.252లో 112 ఎకరాలు, సర్వే నెం.278లో 66.29 ఎకరాలు, సర్వే నెం.361లో 14.05 ఎకరాలు ఇలా దాదాపుగా 230 ఎకరాల 10 గుంటల భూమిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేయుటకు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అలా సేకరించిన భూమిలో 140 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా, మిగతా విస్తీర్ణం ప్రభుత్వ భూమి. ఈ విషయమై అప్పట్లో దినపత్రికల్లో కూడా ఫామ్-సి నోటిఫికేషన్ జారీ చేశారని, దాదాపు 250 మంది రైతుల నుండి 240 ఎకరాల భూమిని సేకరించినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో వాస్తవంగా రికార్డుల్లో లేని వారు నకిలీ లబ్దిదారులు 80 మంది అక్రమంగా ప్రభుత్వం ద్వారా పరిహారం పొందినట్లు గ్రామస్థుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే విజిలెన్స్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే కొంతమంది రైతులకు ఉన్న విస్తీర్ణం కన్నా అధికంగా పరిహారం అందినట్లు తెలుస్తుందని, ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేద విద్యార్థి ప్రతిభను అభినందించిన కెటిఆర్

**షాద్‌నగర్ అక్టోబరు 15, ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివిన విద్యార్థినిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అభినందించారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన భైరమోని రమేష్, మంజుల దంపతులు ప్రభుత్వ ఆసుపత్రి ముందు టిఫిన్ సెంటర్‌ను నడుపుకుంటూ తమ కూతుళ్లను చదివించుకుంటున్నారు. వారి పెద్ద కుమార్తె భైరమోని మేఘన తల్లి దండ్రుల కష్టానికి తగ్గట్లు చదువుకొని ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాసులు తక్షణ సాయంగా పేద విద్యార్థినికి 40 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. అంతే కాకుండా మేఘన ఎంబీబీఎస్ పూర్తి చేసే వరకు పూర్తి ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మేఘనను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పేద విద్యార్థులకు కార్యకర్తలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్ బచ్చలి నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



# నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన సభ సక్సెస్

## -హాజరైన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, సిఎం రేవంత్‌రెడ్డి

## -నేవీ రాడార్ స్టేషన్ రావడం అదృష్టం : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి




**వికారాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** జిల్లాలోని పరిగి నియోజకవర్గం పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ(వీఎల్ఎఫ్) రాడార్ స్టేషన్ శంఖుస్థాపన సభను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరయ్యారు. ఆయనతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కేంద్ర మంత్రి బండి సంజయ్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంపీ డీ.కే.అరుణ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలె యాదయ్యలు హాజరయ్యారు. సభాస్థలికి ముఖ్యతిథులు మధ్యాహ్నం 1.35 గంటలకు చేరుకున్నారు. అనంతరం వేధపండితులతో పూజలు నిర్వహించి ముఖ్యతిథుల చేతుల మీదుగా నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. అంతకు ముందు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, నేవీ(వీఎల్ఎఫ్) రాడార్ స్టేషన్ ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం ఈ ప్రాంతవాసుల అదృష్టమని అన్నారు. గత 15 సంవత్సరాల నుంచే నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు కోసం సన్నాహాలు జరిగాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దామగుండం అటవీ ప్రాంతంలో భూసర్వే వంటి పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నేవీ రాడార్ ఏర్పాటు కోసం తమ సహకారం అందించామన్నారు. అధికారిక లెక్కల ప్రకారం దామగుండం అటవీ ప్రాంతంలో 2 లక్షల చెట్లు ఉన్నాయని, వాటిలో 1800 చొట్లను తొలగించి, రీ ప్లాంటేషన్ చేయడంతో పాటు రాడార్‌కు సంబంధించిన నిర్మాణాలు చేపడుతారని స్పష్టం చేశారు. నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లదని ఆయన తెలిపారు. రాజకీయంగా గిట్టని వారు ఈ ప్రాంత ప్రజల్లో లేనిపోని అనుమానాలు రేకెత్తించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎలాంటి అపోహాలకు లోను కావద్దని, రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో స్కూల్స్, కాలేజీలు, ఆసుపత్రులు వస్తాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం లో స్థానికులకు 50 శాతం రిజర్వేషన్ లభిస్తుందని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలకు రాడార్ స్టేషన్ ఏర్పాటుతో ఎలాంటి నష్టం లేదని, ఎలాంటి అపోహాలకు గురికావద్దని ఆయన స్పష్టం చేశారు. రాడార్ పై ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే తమిళనాడులో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్ సందర్శనకు తీసుకువెళ్ళి అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నావికాదళ ప్రధాన అధికారి దినేశ్ త్రిపాఠి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, స్థాని ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాస్‌బుక్కులో తప్పు సవరణకు రూ.6.42 లక్షలు

**-ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది హస్తవాటం**
**-తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు**
**-జిల్లా కలెక్టర్, షాద్‌నగర్ ఆర్డీవోలకు నివేదిక అందజేస్తాం**



ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం

**షాద్‌నగర్ అక్టోబరు 15, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో అవినీతి హెచ్చు మీరిపోతుందనడానికి ఈ సంఘటన ఓ నిదర్శనం. కేవలం ఓ రైతు పాసుబుక్కులో దొర్లిన తప్పును సవరణ చేయడానికి అక్షరాల 6 లక్షల 42 వేల రూపాయలు లంచంగా తీసుకున్నాడు. అదిగో చేస్తా.. ఇదిగో చేస్తా అంటూ గత ఆరు నెలల నుండి సదరు రైతును కార్యాలయం చుట్టూ పనికోసం తిప్పిస్తున్న ఓ అక్రమ అవినీతి సిబ్బంది బండారం బయటపడింది. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ (షాద్‌నగర్) తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పోలే నరేందర్ ఓ రైతుకు పాసుబుక్కులో సవరణ చేస్తానని నమ్మించి ఏకంగా 6లక్షల 42వేల రూపాయలు నొక్కేశాడు. మండలంలోని బూర్గుల గ్రామానికి చెందిన కావలి అంజయ్య అనే రైతు గ్రామ శివారులోని సర్వే నెం.575లో గల 2-17 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన భూమి వివరాలు తప్పుగా నమోదయ్యాయి. ఇట్టి తప్పును సరిచేసి ధరణి రికార్డులలో జతపర్చాల్సిన అంశంపై బాధితుడు కావలి అంజయ్య కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్ పోలె నరేందర్‌ను కొంత కాలం క్రితం సంప్రదించాడు. ఈ పని సరిచేయడానికి నరేందర్ సదరు రైతు వద్ద 6లక్షల 42వేల రూపాయలు తీసుకున్నట్లు బాధిత రైతు కావలి అంజయ్య ఆరోపిస్తున్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారధిని కలుసుకున్న బాధిత రైతు అంజయ్య లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ పార్థసారధి ఈ ఘటనపై విచారణకు కింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయమై తహసీల్దార్ పార్థసారధిని మీడియా వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది నరేందర్‌పై ఫిర్యాదు వచ్చిన విషయం వాస్తవమేనని, దీనిపై విచారణ కోసం ఆదేశించినట్లు తెలిపారు. నివేదిక రాగానే స్థానిక ఆర్డీవోకు, అదేవిధంగా జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లో నష్టపోయి..దొంగగా మారి..




విలేకరుల సమావేశంలో చోరికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, సిఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజం రెడ్డి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** విలాసవంతమైన జీవితం గడపాలని ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతూ నష్టపోయి వంటరి మహిళలు, వృద్దులను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో యాచారం గ్రీన్ ఫార్మ పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం ఎసిపి కార్యాలయంలో ఎసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 10వ తేదిన యాచారం గ్రీన్ ఫార్మా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకులమైలారం గ్రామంలో వంటరిగా ఉన్న వృద్ద మహిళ దేవరశెట్టి సుమతమ్మ ఇంటికి రాత్రి సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి మీ ఇంటిపై దసరా పండగా సందర్భంగా ఫ్లెక్సి పెట్టాలని చెప్పి ఇంట్లోకి చొరబడి వృద్దురాలుని ఒకరు గిట్టిగా పట్టుకొని మరోకరు బంగారు గాజులు, పుస్తెల తాడు కత్తెరతో కట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారని వివరించారు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే గ్రీన్ ఫార్మ పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణంరాజు నేతృత్వంతలో ఎస్ఐ తేజం రెడ్డితో పాటు క్రైం పోలీసులు, సివిల్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పాడి కేసును చేదించి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు దొంగలు వైత్రిలహరి కాలని, పెద్దంబర్ పేట్ గ్రామం, అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన వూటువూరి ప్రభాస్ (20), శాలిగౌరారం గ్రామం, నల్లగొండ జిల్లా కు చెందిన గుండ్లపల్లి శివ (19)లను అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసినట్లు వివరించారు. వారి వద్దనుండి చోరి చేసిన ఆరు తులాల బంగారు ఆభరణాలు ( 4 బంగారు గాజులు, రెండు తులాల పుస్తెల తాడు), ఒక బ్లూ కలర్ బెలెనో కారు, ఐ ఫోన్ 13 మొబైల్, కత్తెర స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిదంగా ఈ కేసును చేదించడంలో ముఖ్య పాత్ర పోశించిన పోలీసులకు నగదు బహుమతిని అందించారు. ఇబ్రహీంపట్నం ఎసిపి పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రజలు తమ గ్రామల్లో, కాలనీల్లో ఏవరైన అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడ వెల్తున్నారు, మొబైల్లో ఎం చేస్తున్నారు, పిల్లల వ్యవహార శైలిపై ఓ కన్నేసి ఉంచాలని ఎసిపి కెపివి రాజు సూచించారు.

## లక్షల్లో ముంచేసిన రాజస్థాన్ వ్యాపారి




మండల కేంద్రంలో మూసిఉన్న కిరాణం దుకాణం

**నవాబుపేట అక్టోబర్ 15 ప్రభాతవార్త**

నమ్మినానబోస్తే పుచ్చిబుర్రలైన చంధంగా లక్షల్లో రూపాయల కుచ్చిటోపి పెట్టిన సంఘటన అలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రంలో రాజస్థాన్‌కు చెందిన రామ్ అనే వ్యక్తి హనుమాన్ కిరాణ దుకాణం ఏర్పాటు చేసి కోన్ని సంవత్సరాలు నమ్మకంగా నడిపారు. దీంతో స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు పూర్తిగా నమ్మారు. ఈ నేపథ్యంలో వ్యాపారం పేరిట పలువురి వద్ద లక్షల్లో అప్పులు చేసి రాత్రికీ రాత్రి బిచాన ఎత్తేవేయడంతో బారీ మొత్తం అప్పు ఇచ్చిన వారు కంగుతిన్నారు. ఆచూకీ కోసం యత్నించారు. అయినా ఆచూకీ లభించడంక పోవడంతో బిక్కమొఖం వేశారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. దాదాపు 40 లక్షల రూపాయల వరకు అప్పులు ఎగ్గోట్టినట్లు తెలుస్తోంది. ఇదిఇలా ఉండగా రాజస్థాన్‌కు చెందిన వారు కోకోళ్ళలుగా ఇక్కడ వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో సహితం స్థానికులకు ఇబ్బందిగా మారిందని అనిన్న రకాల వ్యాపారాలు ఏర్పాటు చేవయడంతో ఇక్కడి వారికీ ఇబ్బందిగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేకాకుండా బంగారంపై అప్పు ఇచ్చే వడ్డి వ్యాపారులు కూడా ఉన్నారని ఈ ఘటనతో బంగారం తాకట్టు పెట్టిన వారు ఆందోళన చెందుతున్నారు. వారి అసలు చిరునామాలు సేకరించాలని గడువు విధించి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించే విధంగాపోలీసులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పశువుల దొంగల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**షాద్‌నగర్ అక్టోబరు 15, ప్రభాతవార్త :** పశువులను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన మంగళవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫరూఖ్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామానికి చెందిన నందిగామ శ్రీధర్, వడ్ల శివకుమార్‌లు రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై వ్యవసాయ పొలాల వద్ద రెక్కీ చేసి పథకం ప్రకారం టాటా ఏసీ వాహనంలో పశువులను దొంగిలించే వారు. ఇటీవల మండలంలోని వెలిజర్ల, ఎల్లంపల్లి, కేశంపేట మండలంలోని వేముల్‌నర్వ గ్రామాల్లో పశువులు కనిపించకుండా పోయాయి. ఈ విషయంలో వెలిజర్ల గ్రామానికి చెందిన రాఘవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. మంగళవారం ఇరువురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## 258 పశువులకు ఉచితంగా టీకాలు

**ఆమనగల్లు, అక్టోబర్15, ప్రభాతవార్త:**

పశసంవర్థక శాఖ ఆదేశానుసారం మండల పశువైద్యశాల ఆధ్వర్యంలో మంగళ వారం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి అగ్నివేశ్ సిబ్బందితో కలిసి మొదటిరోజు ఆమనగల్లు పట్టణంలో 258 పశువులకు టీకాలు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం పశుసంవర్థకశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14వ రకు నెలరోజులపాటు పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న విషయం తెలిసిందే. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పశువులకు టీకాలు వేస్తామని అధికారి తెలిపారు. అందులో భాగంగానే మొదటిరోజు ఆమనగల్లు పట్టణంలో 89 ఆవులు, 169 గేదేలకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి అగ్నివేశ్ తెలిపారు. రెండవరోజు బుధవారం కూడా ఆమనగల్లు పట్టణంలో టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉచితంగా వేస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి అగ్నివేశ్ కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సులేమాన్, జేవిఓ యాదయ్య, విఏ బురానొద్దిన్, ఓఎస్ పాలక్ష, గోపాల మిత్రలు హరిష్, రమేశ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేవి రాడార్‌ను వ్యతిరేకిస్తూ నిరసనలు

### -ముందస్తు అరెస్టులు



**పరిగి అక్టోబరు15,ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా దామగుండం అడవిలో నేవి రాడార్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ దామగుండం అడవి పరిరక్షణ జేఎసి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం దామగుండంలో కేంద్ర మంత్రి రాజ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేవి రాడార్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో పలు పార్టీల నాయకులు, అడవి పరీరక్షణ సభ్యులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. జిల్లా ప్రజల అభిప్రాయాల సేకరణ చేయకుండా నేవీ రాడార్ ఏర్పాటు చేయడం సరికాదని, ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, నిర్బంద పాలన అని పలువురు విమర్శించారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో పరిగి మాజీ జడ్పిటిసి ప్రవీణ్ కుమార్ రెడ్డి, పూడూరు మాజీ ఎంపిపి మల్లేశం, దామగుండం అడవి పరిరక్షణ జేఎసి చైర్మన్ దేవనోనిగూడ వెంకటన్న, కోఆర్డినేటర్స్ రామన్న మాదిగ, ఎరన్ పల్లి శ్రీనివాస్, సునంద బుగ్గన, కౌన్సిలర్ రవి కుమార్, టిజెసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ , జేఎసి కోఆర్డినేటర్ మంచన్‌పల్లి ఆనంద్, సింగం , జంగయ్య, ఎర్ర ప్రవీణ్ కుమార్, సుభాష్, శ్రీనివాస్, శేరి రామ్ రెడ్డి, పీరంపల్లి రాజు, మాజీ ఎంపిటిసి కృష్ణ గౌడ్, ప్రజాసంఘాల నాయకులు ఉన్నారు.



విద్యార్థులకు పతకాలు అందచేస్తున్న ఎంపిడిఓ రాజశేఖర్

## 10లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సిల్వర్ పతకాలు

**-వచ్చే విద్యాసంవత్సరంలో బంగారు పతకాలు ఇస్తామని ప్రకటన**

**న్యాల్‌కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు తన తండ్రి జ్ఞాపకార్థం ఎస్ఎ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్ సిల్వర్ పతకాలు అందచేశారు. మంగళవారం మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో పాఠశాల టాపర్లుగా నిలిచిన బి.మహేశ్వరి(9.7 జిపిఎ) సి.భానుప్రసాద్(9.7 జిపిఎ), యు.భవాని(9.5 జిపిఎ), ఎం.ప్రతిభ(9.5 జిపిఎ)లకు ఎంపిడిఓ రాజశేఖర్ కవలాస్ శాలువాలతో సత్కరించి సిల్వర్ పతకాలను అందచేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు 10 గ్రాములు, 5గ్రాముల బంగారు పతకాలను అందచేయనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు పతకాలు అందిస్తూ ప్రోత్సాహిస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్‌కు ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, ఎంపిడిఓ రాజశేఖర్ కవలాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలి

**-పట్టణంలో డిగ్రీ విద్యార్థుల ర్యాలీ, రాస్తారోకో**



జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

**జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు పీజీ, డిగ్రీ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థులు భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ప్రైవేటు డిగ్రీ, పీజి కళాశాలల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని ప్రైవేటు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కళాశాలలను మూసివేసి పెద్దఎత్తున విద్యార్థులతో కలసి జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాగృతి కళాశాల చైర్మన్ వెంకరామిరెడ్డి, వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం దంతో ఆర్థిక ఇబ్బందులకు(అధ్యాపకులకు జీతాలు, భవనం అద్దెలు) గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని వారు వినతి చేశారు. కార్యక్రమంలో ఆచార్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్, అధ్యాపకులు, వశిష్ట కళాశాల డైరెక్టర్ అమర్నాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

**రామాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త :** పట్టణంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ముమ్మరంగా కొనసాగుతుంది. మంగళవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం ముందు ఆ పార్టీ నాయకులు టెంట్ వేసుకొని సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఇంచార్జి మురళీధర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, ఓబిసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చింతల శేఖర్, రాష్ట్ర నాయకులు వెలుముల సిద్దరాములు, పట్టణ అధ్యక్షుడు భానుచందర్, పట్టణ కార్యదర్శి శీలం అవినాష్‌రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు దామోదర్, లావణ్య, శంకర్‌గౌడ్, సందీప్, నితిన్, కనకరాజు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి పూజా సామాగ్రి బహూకరణ



పోచమ్మ ఆలయానికి బహూకరించిన అలారం, హారతి పూజా సామాగ్రి

**మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ ఆలయానికి న్యాల్‌కల్ మండలంలోని వడ్డి గ్రామానికి చెందిన మడుపతి సంగయ్యస్వామి మంగళవారం పూజా సామాగ్రి పరికరాలను అందచేశారు. మడుపతి సంగయ్యస్వామి ఆలయానికి అలారం అమ్మవారికి హారతులు, పూజా పాత్రలు అందచేశారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా సంగయ్యస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సంగయ్యస్వామికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో రాస్తారోకో

**నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాశాలల రాష్ట్ర స్థాయిలో నిరవధిక బంద్‌కు మద్దతుగా మంగళవారం నర్సాపూర్‌లోని ప్రైవేటు డగ్రీ, పిజి కళాశాలల మేనేజ్‌మెంట్ కార్యవర్గ సభ్యులు. ఏబివిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ కోసం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్షయ్‌గౌడ్, నాయకులు సాయిరామ్, వరుణ్ భానుప్రసాద్, శ్రీశైలం, కరుణాకర్, మహేందర్, ప్రైవేటు డిగ్రీ, పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్ కార్యవర్గ సభ్యులు, ఎల్లంకి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎన్. అశోక్‌కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రైవేటు డిగ్రీ, పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్ కార్యవర్గ సభ్యులు ఏబివిపి నాయకులు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్**



సమీక్ష సమావేశంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**రామాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాదులోని గాంధీభవన్‌లో మహేష్‌కుమార్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, పార్లమెంట్ ఇన్ చార్జి నీలం మధుముదిరాజ్ పాల్గొన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించే విధానం గూర్చి చర్చించడం జరిగింది. నాయకులు, పార్టీ కార్యకర్తలు పార్టీ అమలు చేస్తున్న పథకాలు సోషల్ మీడియాలో చురుకుగా వచ్చేలా చూడాలని ఆయన కోరారు. అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో 20 ఏళ్ల నుంచి కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం లేనందున స్థానిక సంస్థలలో పార్టీకి అంతగా బలం లేకపోయిందని వివరించారు. అధిష్ఠానం ఉమ్మడి మెదక్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించాలని, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి బలం చేకూరేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పార్టీ అధిష్ఠానానికి సూచించారు. అలాగే రాబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. బీసీ కుల గణన త్వరగా పూర్తిచేసి ముదిరాజు సోదరులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి కృషి చేస్తామని పీసీసీ అధ్యక్షుడు హామీ ఇచ్చారని రామచంద్రగౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారెంటీలు ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తున్నందుకు పార్టీ అధిష్ఠానంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీసీసీ ఆంజనేయులుగౌడ్, సంగారెడ్డి డీసీసీ శ్రీమతి నిర్మాలజగ్గారెడ్డి, సిద్దిపేట డీసీసీ తూంకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు ఫారాలు అందజేస్తున్న పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ తదితరులు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవాలి

**పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్**

**నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.విఠల్, ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు ఫారాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సామ్యానాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు టిఎస్ అధికారఅభ్యర్థిగా వంగ మహేందర్‌రెడ్డి బరిలో ఉన్నందున ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, మండల అసోసియేట్ అధ్యక్షులు ఇంతియాజ్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి, సభ్యులు వీరేశం, వెంకటరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, బాలకిషన్, శ్రీనివాస్, సుచరిత, లక్ష్మి, నాగవేణి, సునీత, హేమలత, శంషాద్‌బేగం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులో నియమించాలి



ఎమ్మెల్యే సునీతారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్టిజన్ కార్మికులు తదితరులు

**నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** టివిఏసి జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులలో కన్వర్షన్ ఇవ్వాలని కోరుతూ నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డికి వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టులలో 19.556 మందికి కన్వర్షన్ ఇవ్వాలన్నారు. మేము సమాజం దృష్టిలో పర్మినెంట్ ఉద్యోగులమని కాని మేము పర్మినెంట్ ఉద్యోగులకు కాదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి చొరవ తీసుకొని మీరు తప్పకుండా తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అంతేగాక ఈ విషయమై సంబందిత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి దీష్టికి తీసుకెళ్ళాలని ఆమె ను కోరడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ విషయమై సంబందిత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రితో మాట్లాడి మీకు న్యాయం చేసెందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టివిఏసి జెఏసి మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా చైర్మన్ బిఎన్ స్వామి, సంగారెడ్డి జిల్లా చైర్మన్ రాములునాయక్, కో చైర్మన్ నాగరాజు, కన్వీనర్ దుర్గేశ్, జాయింట్ సెక్రటరీ సురేశ్, అడ్వైజర్ మహేందర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ జి.నాగరాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్‌లో కలపాలి...!

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాంతాన్ని కరీంనగర్ జిల్లాలో తిరిగి కలపాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ ప్రాంత ప్రజలు గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో చేసిన నియోజకవర్గాల పునర్విభజనలో ఈ హుస్నాబాద్ ప్రాంతాన్ని మూడు జిల్లాలుగా విభజించారని తద్వార నియోజకవర్గ ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంతాన్ని పాత జిల్లా అయిన కరీంనగర్‌లో కలపుతామని ముఖ్యమంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు హామీ ఇచ్చిన వీడియో ప్రస్తుతం హుస్నాబాద్‌కు సంబంధించిన సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం దగ్గరకు వస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ఇప్పటికైనా స్పందిస్తారా లేదా అనే విషయంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంపై స్థానిక మంత్రి, ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుదో వేచిచూడాల్సిందే.

## పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

**-పశుసంవర్ధక శాఖ ఏడి రమేష్‌బాబు**

**గజ్వేల్, అక్టోబరు 15 (ప్రభాతవార్త):**

పశువుల్లో గాలికుంట వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పశువుల నోటిలో, కాలి గిట్టల మధ్య పుండ్లు రావడం, జ్వరంగా ఉండటం గాలికుంటు వ్యాధి లక్షణాలని, ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశు వైద్యాధికారులను, గోపాలమిత్రలను సంప్రదించి పశువులకు ముందస్తు వైద్యం చేయించాలని పేర్కొన్నారు. రాజిరెడ్డి పశువైద్య శిబిరంలో 48 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది మీన, హాజీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

## భూనిర్వాసితుల అభ్యంతరాలు స్వీకరించాం : ఆర్డీవో

**నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రీజినల్‌రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతుల అవార్డు ఎంక్వైరీ కార్యక్రమంలో రైతులు తమ అభ్యంతరాలను తెలియపరిచారని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని రైతువేదికలో భూనిర్వాసిత రైతులతో విచారణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో రీజినల్‌రింగ్ రోడ్డులో భూముల కోల్పోతున్న రెండు గ్రామాలు రెడ్డిపల్లి, కొంతాన్‌పల్లి రైతులతో అవార్డు ఎంక్వైరీ నిర్వహించామన్నారు. సమావేశంలో భూనిర్వాసిత రైతులు ఇచ్చిన అభ్యంతరాలను తెలియజేయగా వాటిని స్వీకరించామని తెలిపారు. ఈ భూముల్లో అభ్యంతరాలపై ముందుగా రైతులకు సమాచారం అందించి మళ్లీ అభ్యంతరాలున్న భూములు రీసర్వే చేసి సమస్య పరిష్కరిస్తామని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కాగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు కొద్ది మంది మాత్రమే వచ్చారు. మరి కొంత మంది రైతులు ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించారు. కార్యక్రమంలో అధికారులు, భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## దసరాకు ఆర్టీసి డిపోకు భారీ ఆదాయం : డిఎం

**జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** దసరా పర్వదినాలను పురస్కరించుకుని జహీరాబాద్ ఆర్టీసి డిపో భారీగా ఆదాయం వచ్చిందని డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌లు పేర్కొన్నారు. దసరా స్పెషల్ ఆపరేషన్-2024లో భాగంగా రిటర్న్ జర్నీ ప్రయాణికుల కొరకు సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రెగ్యూలర్ సర్వీసుల ద్వార 43752 మంది ప్రయాణీకులు ఆర్టీసి బస్సుల్లో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారన్నారు. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపి స్పెషల్ ఆపరేషన్‌లో భాగస్థులైన అద్దె బస్సు, డిపో సిబ్బందిని డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. బస్టాండులో మహిళ దొంగలించిన సెల్ ఫోన్‌ను. 51వేల రూపాయలను పట్టుకున్న గంగామణి, సౌజన్యలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు.

## మానవతావాది రతన్ టాటా

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** మానవతావాధి రతన్ టాటా అని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పెన్న బోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత రతన్ టాటా అని, ఆయన దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశంలో ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పించడంతో పాటు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవచేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో దేశం అంతా కరోనా విపత్కర పరిస్థితిలో ఉన్న సమయంలో 15వందల కోట్లు ప్రభుత్వానికి అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. మానవతా వాధి రతన్‌టాటాకు కేంద్ర ప్రభుత్వం భారతర్న ప్రకటించి గౌరవించాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు కరువు...!

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** పట్టణంలోని బస్తీ దవాఖానాలో బిపి, షుగర్ మాత్రలు కరువయ్యాయని రోగులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మంగళవారం పట్టణంలోని గోదాం గడ్డలో ఉన్న బస్తీ దావాఖానాలో బిపి, షుగర్ మాత్రలు లేకపోవడంతో రోగులు వెనుతిరిగినట్లు తెలుస్తోంది. అయితే ఆసుపత్రికి వచ్చి నిరాశతో భయటకు వెల్తున్న రోగులను ఆసుపత్రిలో సౌకర్యాల గురించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందు బిల్లలు లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరిండెంట్, వైద్యులు, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య విధాన పరిషత్ ముఖ్య కార్యదర్శి, సిద్దిపేట జిల్లా కలెక్టర్‌లు వెంటనే స్పందించి ఆసుపత్రిలో అవసరమైన మందు బిల్లలు పంపించి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని

**సూచించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర**

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదకలు అందేలా చూడాలని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ సూచించినట్లు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) తెలిపారు. హైదారాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని టిపిసిసి అధ్య క్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనరసింహను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా మంత్రుల సూచనలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, నజ్జు, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న అత్తు



మాజీ మంత్రి హారీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

## మాజీ మంత్రి హారీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** విజయదశమి పండగను పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హారీష్‌రావును హైదరాబాద్‌లోని కోకాపేటలో ఆయన నివాసగృహంలో మంగళవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పబ్బా మహేశ్‌గుప్త, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, కౌన్సిలర్‌లు పంబళ్ల రాంచందర్, సరితా ఆంజనేయులుగౌడ్, గొర్రె వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌రెడ్డిని పరామర్శించిన నరోత్తం

**న్యాల్‌కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడి ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జైపాల్‌రెడ్డిని మంగళవారం టిఎస్ ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం పరామర్శించారు. హద్నూర్ గ్రామంలోని జైపాల్‌రెడ్డి నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, షాహిద్ పటేల్, నర్సారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్, షకీల్ తదితరులు ఉన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటకూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీ నుంచి నవంబరు 28వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విశాల్‌కుమార్ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో శిబిరాలు నిర్వహించి ఆవులు, గేదెలకు గాటికుంట నివారణ టీకాలు వేస్తామని, అందుకు రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో నిర్వహించే శిబి రాల వివరాలు ఒక రోజు ముందుగానే గ్రామంలో టాం టాం వేయిస్తా మన్నారు. పశువులకు గాలికుంట వ్యాధి సోకకుండా ముందస్తుగా వేస్తున్న టీకాలను రైతులు తాము సాకుతున్న పాడి గేదెలకు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**వట్‌పల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతులబోగుడ ఆదర్శపాఠశాలలో తాత్కాలిక ప్రాతిపాదికన 2024-25 సంవత్సరానికిగాను గణితం బోధించుటకు ఎఎస్‌సి,బిఇడి అర్హత కలిగినవారు పిజిటి ఉపాధ్యాయులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.దీనా మంగళవారం తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ ఉదయం 10-30 ని.లకు ఇంటర్వ్యూ డెమో ద్వారా అభ్యర్థులను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. డెమోకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్‌లు ఒకసెట్ జిరాక్స్ కాపీలను తీసుకొనిహాజరుకాగలరని తెలిపారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళి

**చిన్నశంకరంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శశిధర్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించి, దేశ రక్షణ దిశను మార్చి, క్షిపణి పితామహుడయ్యాడని కలాంను కొనియాడారు. అంతేగాకుండా అంతరిక్ష పరిశోధనల్లో ఇండియా కలలకు రెక్కలు తొడిగారని, ప్రజల రాష్ట్రపతిగా యువతకు స్ఫూర్తి మంత్రంగా నిలిచిన యోధుడు కలాం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు**



ఆవంచలో ఫారం పాండ్ వర్క్ సైట్‌ను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రావు

**నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** నాటిన ప్రతి మొక్కను రక్షించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామంలో ఫారం పాండ్‌వర్క్ సైట్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం ఈజీఎస్‌వర్క్ పారం పాండ్ రెవెన్యు ప్లాంటేషన్ పెట్టడమే కాకుండా రోడ్డు కిరువైపులా చెట్లను నాటి వాటిని పరిరక్షించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి మల్లేషం, టిఏ మురళీ, సివో సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఉపాధీ హామీ కూలీలు తదితరులుపాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణాన్ని నిలబెట్టండి

**-సిజిఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి**

**గుమ్మడిదల, అక్టోబరు 15 ప్రభాతవార్త:**

రక్తదానం చేయండి.. ప్రాణాన్ని నిలబెట్టండి అంటూ సీజీఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామ పరిధిలో వివేకానంద స్వచ్ఛంద సంస్థ సేవా సమితి ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి ప్రాణాపాయ పరిస్థితుల్లో అత్యంత ఉపయోగపడేది కేవలం రక్తమేనని అన్నారు. రక్తదానం చేసి ప్రాణాలను నిలెబెట్టవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, యోగ గురువు సరెడ్డిగారి భిక్షపతిరెడ్డి, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, గటాడి రమేష్, సూర్యనారాయణ, కమ్మరి వెంకటేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

**చిన్నశంకరంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తనపై అసభ్యంగా ప్రవర్తించాడనే మనస్తాపంతో వివాహిత మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్నశంకరంపేటలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం...పట్టణానికి చెందిన యాదమ్మ(40), కూలీ పనులు చేసుకుంటూ ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు కుమారులతో జీవిస్తుంది. ఏడు సంవత్సరాల క్రితం భర్త యాదగిరి మృతి చెందాడు. ఇదే పట్టణానికి చెందిన మాల్లుమ్ రాములు ఆదివారం యాదమ్మ ఇంటికి వచ్చి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. రాములు చేసిన పనికి పరువుపోయిందని యాదమ్మ ఇంట్లో మంగళవారం ఉదయం ఉరేసుకోగా గమనించిన కుటుంబ సభ్యులు నార్సింగ్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సంగారెడ్డిలో మహిళ అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పుల్‌కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన వడ్డె ఎల్లమ్మ(30) సంగారెడ్డిలో అదృశ్యమయింది. ఈ నెల 9వ తేదీన సాయంత్రం ముదిమాణిక్యం నుంచి ఆర్టీసి బస్సులో సంగారెడ్డి వచ్చి తిరిగి రాత్రికి ఇంటికి చేరుకోలేదని సంగారెడ్డి పట్టణ ఠాణా ఎస్ఐ బాస్కర్ తెలిపారు. మంగళవారం తన భార్య ఆచూకి తెలియడం లేదని భర్త లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్ వివరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉన్నత పాఠశాలకు చెందిన బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు

**కోటిపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :** కోటిపల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001,2002, బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు మంగళవారం నాడు బిరెల్లి సంగయ్య ఫామ్‌హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా2001,2002,లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తరువాత ఆనాటి స్నేహితులను కలుసుకోవడం వారి ఆనందానికి అవధులు లేవు,పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజుల్లో ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్త పరిచారు. విద్యార్థి దశలో మరువు రాని జ్ఞాపకాలను నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరవ లేమన్నారు. విద్యార్థులు ఎవరైనా ఆనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అలానే పాఠశాల విద్య అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. 22 సంవత్సరాలు తరువాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని వారు పేర్కొన్నారు. సీఎచ్, అశోక్, యండి,ముస్తాక్, యం,నర్సిములు, కె,నరేందర్‌రెడ్డి, కె, నర్సి ములు, సత్తిరెడ్డి, రాజునాయక్, కరీంపూర్ శ్రీను, నజీర్, బార్వాద్ శ్రీను, సల్లావోద్దిన్, సూడె మాల్‌రెడ్డి, ఈడ్గి నరేందర్‌గౌడ్, అల్లిపూరం నర్సిములు స్వరూప, లావణ్య, నాగలక్ష్మి, చంద్రకళ, సలిమాబేగం, పిర్దోజబేగం, దేవకమ్మ, గంగమ్మ, హంసమ్మ, పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**



అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) :** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శప్రాయుడని, యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద విద్యా సంస్థల కరస్పాండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, క్షిపణి పితామహుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఆయన ఎంతో సేవచేశారని కొనియాడారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశాన్ని బలమైన అనుశక్తి గల దేశంగా తీర్చిదిద్దారని అన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి, అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఆయన నిరాడంబరంగానే జీవితం కొనసాగించారని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పేదరికం అడ్డురాదని చెప్పడానికి డాక్టర్ అబ్దుల్ కలాం ఒక ఉదాహరణ అని, విద్యార్థులపై, యువతపై కలాంకు అపారమైన నమ్మకం ఉండేదని, ఆమహనీయుడిని స్ఫూర్తిగాతీసుకోవాలని సూచించారు. కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దూల్ కలాం జయంతి వేడుకలు



అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 15,ప్రభాత వార్త:** భారత క్షిపణి విపణిని ప్రపంచానికి చాటిన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఎపిజే అబ్దూల్ కలాంయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్వర్గీయ రాష్ట్రపతి అబ్దూల్ కలాం 11 వ జయంతి వేడుకలు అవుశాపూర్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ నేతలు అవుశాపూర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దూల్ కలాం దేశానికి అందించిన సేవలను స్మరించారు. తమిళనాడు రామేశ్వరం వంటి మారుమూల ప్రాంతంలోని అతి పేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి తన అసమాన ప్రతిభ ద్వారా అటు విజ్ఞానిక రంగంతో పాటు దేశ ప్రథమ పౌరుడిగా అత్యున్నత స్థానాలకు చేరుకున్న ఆయన ప్రస్థానం నేటియువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ నాయకుడు ఏనుగు మశ్చేందర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి గోమాత అందజేత

**ఘట్‌కేసర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబ మల్లిఖార్జునస్వామి దేవాలయానికి గూడెపు నరేశ్ గోమాతను ఇచ్చారు. దేవాలయానికి దాతల సహకారంతో వివిధ పనులు చేస్తుండగా ఆలయ పవిత్రను పెంపొందించేందుకు నరేశ్ ముందకు వచ్చి తన వంతుగా ఆవును అందించారు. ఈమేరకు సోమవారం ఆలయంలో స్వామికి కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు చేసి ఆలయ ధర్మకర్త కట్లం చెన్నప్పకు నరేశ్ గోవును అప్పగించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని చెన్నప్ప కోరారు.

## బీజేపీ సభ్యత్వం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..

**షాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**బీజేపీ సభ్యత్వం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. దేశ ప్రగతి బీజేపీతోనే సాధ్యమన్నారు.పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. బూత్ బలంగా ఉంటేనే రాబోవు రోజుల్లో పార్టీ అధికారంలోకి రావడం సాధ్యమన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు సభ్యత్వాలు అధికంగా చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల దళితమోర్చా అధ్యక్షులు మహేందర్, గ్రామ బూత్ అధ్యక్షులు రాఘవేందర్, నవీన్, నాయకులు శ్రీనివాస్, హరికృష్ణ, శ్రీను, గ్రామస్థులు ఉన్నారు.

## చెత్త బుట్టల్లో చెత్తను వేసి వాహనాలకు అందించాలి



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో చెత్తబుట్టలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ హంసరాణి

**మేడ్చల్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** చెత్తను చెత్త బుట్టల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో కౌన్సిలర్ హంసరాణి కృష్ణగౌడ్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరి సరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు చెత్తను ఆరు బయట వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని సూచించారు. ఇంటిలోనె తడి, పొడి చెత్తను వేరు వేరుగా చేసివాహనాలకు అందించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రతతోనె రోగాలు దరి చేరవని, పతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, అర్జున్ బాబు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలి, పెండింగ్ డబ్బులు చెల్లించాలి



మేడ్చల్ ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**మేడ్చల్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** తమ కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని మద్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. మేడ్చల్ ఎంఈఓ కార్యాలయం ఎదుట మద్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు ఏమి చేయలేదని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా వస్తే తమ బతుకులు బాగు పడతాయని అనుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి తమకష్టాలను పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది వేల జీతం అందిస్తామని చెప్పి పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గుడ్ల రేటు పెరిగినా తామె భరించుకుని పిల్లలకు వండి భోజనాన్ని అందిస్తున్నామని చెప్పారు. సక్రమంగా డబ్బులు రాకపోవడంతో సొమ్ములు కుదువ పెట్టి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు పది వేల జీతం అందించాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మద్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు ప్రేమలత, కార్మికులు పాల్గొన్నారు.

## లక్షల్లో ముంచేసిన రాజస్థాన్ వ్యాపారి



మండల కేంద్రంలో మూసిఉన్న కిరాణం దుకాణం

**నవాబుపేట అక్టోబరు 15 ప్రభాతవార్త :**నమ్మినానబోస్తే పుచ్చిబుర్రలైన చంధంగా లక్షల్లో రూపాయల కుచ్చిటోపి పెట్టిన సంఘటన అలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రంలోరాజస్థాన్‌కు చెందిన రామ్ అనే వ్యక్తి హనుమాన్ కిరాణ దుకాణం ఏర్పాటు చేసి కోన్ని సంవత్సరాలు నమ్మకంగా నడిపారు. దీంతో స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు పూర్తిగా నమ్మారు. ఈ నేపథ్యంలో వ్యాపారం ఎరిట పలువురి వద్ద లక్షల్లో అప్పులు చేసి రాత్రికీ రాత్రి బిచాన ఎత్తేవేయడంతో బారీ మొత్తం అప్పు ఇచ్చిన వారు కంగుతిన్నారు. ఆచూకీ కోసం యత్నించారు. అయినా ఆచూకీ లభించడంక పోవడంతో బిక్కమొఖం వేశారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. దాదాపు 40 లక్షల రూపాయల వరకు అప్పులు ఎగ్గోట్టినట్లు తెలుస్తోంది.ఇది ఇలా ఉండగా రాజస్థాన్‌కు చెందిన వారు కోకోళ్లులుగా ఇక్కడ వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో సహితం స్థానికులకు ఇబ్బందిగా మారిందని అనిన్న రకాల వ్యాపారాలు ఏర్పాటు చేవయడంతో ఇక్కడి వారికీ ఇబ్బందిగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేకాకుండా బంగారంపై అప్పు ఇచ్చే వడ్డి వ్యాపారులు కూడా ఉన్నారని ఈ ఘటనతో బంగారం తాకట్టు పెట్టిన వారు ఆందోళన చెందుతున్నారు. వారి అసలు చిరునామాలు సేకరించాలని గడువు విధించి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించే విధంగాపోలీసులు చర్యలు తీసు కోవాలని పలువురు కోరుతున్నారు.

## నిరుపేదలకు తనవంతు సహాయం అందజేస్తా

**మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి**

**పెద్దేముల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** నిరుపేదలకు తనవంతు సహాయం అందజేయడానికి కృషిచేస్తానని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటమ్మ మృతిచెందడంతో మంగళవారం బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానిలోపేదలకు కొంతనైన సహాయం అందించాలని అన్నారు. నిరుపేదలకు చేసిన సహాయంలో ఉన్న తృప్తి మరేందులోలేదని అన్నారు. నిరుపేదల కష్టసుఖాలలో వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడుమైపూస్, నాయకులు ద్యావరి శివారెడ్డి, తాడి అంజిలయ్య, హకీంప్యాట దస్తప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



ఘనాపూర్‌లో పనులు గుర్తిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 15,(ప్రభాతవార్త):** గ్రామంలోని ప్రజలు, రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో 2025, 2026 సంవత్సరానికి సంబందించిన ప్రణాళికలపై గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తిం చారు. గ్రామం లోని రైతుల పొలాలకు వెల్లి చేయాల్సిన పనులను ఆన్‌లైన్ చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలతో పనులు చేయించ నున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ హన్మంత్‌రెడ్డిపాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర..నిమజ్జనం



ఘట్‌కేసర్ దుర్గామాత ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, అక్టోబరు15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో దుర్గామాత శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎదులాబాద్ రోడ్డు మహంకాళీ దేవాలయం పక్కన దుర్గామాతను ప్రతిష్టించి పూజలు జరిపారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా ఈనెల 3 నుంచి 12 వరకు నిత్యం అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్దలతో జరిపారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతను నవశక్తి రూపాలలో అలంకరించి నిత్యం కుంకుమార్చన పూజలు చేశారు. ఉత్సవాలు ముగియడంతో అమ్మవారిని ఘనంగా ఊరేగింపు జరిపి ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువులో నిమజ్జనం చేశారు. అమ్మవారి శోభాయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌లు పాల్గొనగా నిర్వహకులు శాలువా, తలపాగతో సన్మానించారు. ఎదులాబాద్‌రోడ్డు మొత్తం లైటింగ్‌తో దగదగలాడింది. శోభాయాత్రలో మిరుమిట్లుగొల్పే స్వాగత లైటింగ్, వివిధ రకాల బ్యాండ్‌మేళాలు, పలు రకాల వేషధారణలతో కళాజాత కళాకారులు, ఆర్కెస్ట్రా, ఆట, పాట, యువకుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. జోగిని నిషాక్రాంతి బోనం ప్రదర్శన ఆకట్టుకున్నది. ఊరేగింపుకు విచ్చేన ప్రజాప్రతినిధులు, నాయకులను నిర్వహకులు ముత్యాలుయాదవ్, కార్తీక్‌యాదవ్‌లు శాలువాలతో సన్మానించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారి శోభాయాత్ర వేడుకలను తిలకించారు. ఈసందర్భంగా వేసిన లక్కీడ్రా తీసి విజేతలకు బహుమతులను ఇన్‌స్పెక్టర్ పరశురాం చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన దుర్గామాత ఊరేగింపులో వారు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, గడ్డిఅన్నారం ఎఎంసీ డైరక్టర్ చిల్కూరి మచ్చే ఉధర్‌రెడ్డి, కౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ వార్డుసభ్యులు వి.బి.వెంకట్‌నారాయణ, నాయకులు లద్దాయాదవ్, ఎదుగని శ్రీరాములు, బొక్క సత్తిరెడ్డి, గోదా సురేశ్‌యాదవ్, ఎం.శ్రీనివాస్, డి. గోపాల్‌గౌడ్, కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలను అదుపుచేయండి

**షాద్‌నగర్ పోలీసులకు విష్ణువర్ధన్ రెడ్డి విజ్ఞప్తి**
**సీసీ కెమెరాలపైనే ఆధారపడితే దొంగతనాలు ఆగవు**
**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) :** షాద్‌నగర్ పట్టణంలో ప్రజలకు ఆర్థిక భద్రత కరువైందని, కేవలం సీసీ కెమెరాలు పనిచేయకపోతే దొంగలను పసిగట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారని షాద్‌నగర్ బీజేపీ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో తరచూ చిన్నచిన్న దొంగతనాలతో పాటు బైకులు, సెల్‌ఫోన్‌ల దొంగతనాలు, పిక్ పాకెటింగ్ నేరాలు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. షాద్‌నగర్ బస్టాండ్‌లో ఇటీవల వరుస చోరీలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని, బాధితులు తమ గోడు వెల్లబోసుకుంటున్నారని పేర్కొన్నా రు. సెల్‌ఫోన్ల చోరీలు అధికంగా జరుతున్నాయని, ఆర్టీసీబస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర రద్దీ ప్రాంతాలలో దొంగతనాలు జరుగుతున్నాయని పేర్కొ న్నారు.

ఈ విషయాన్ని పట్టణ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పిడి నాయుడితో మాట్లా డినట్లు తెలిపారు. రద్దీ ప్రాంతాలలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని అధికారులు చెబుతున్నారని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీసీ కెమె రాలు పనిచేసినా, పని చేయకపోయినా చోరీలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యా మ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**సీసీ కెమెరాల నిర్వహణపై నిర్లక్ష్యం**

పట్టణంలో రద్దీ ప్రాంతాలు, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు పనిచేయకపోతే, పోలీసులు వారిని అప్రమత్తం చేసి, వారితో సమావేశాలు నిర్వహించి వారిని చైతన్యపరచాలని అన్నారు. పట్టణంలో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదో పోలీసులు గుర్తించాలని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో అనేక పరిశ్రమల యజమానుల నుండి, పౌరుల వద్ద, ఇతర సంఘాల వద్ద స్థానిక పోలీసు అధికారులు సీసీ కెమెరాల కోసం లక్షల రూపాయలు సేకరించారని, ఆ డబ్బులతో ఎక్కడెక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. అప్పట్లో షాద్‌నగర్‌లో పనిచేసిన కొంత మంది పోలీసు అధికారులు కెమెరాల పేరిట భారీ స్కామ్‌కు పాల్పడ్డారనే విమర్శలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా బాధితుల ఆవేదనను అర్థం చేసుకొని వీటిపై ప్రత్యేక దృష్టిసారించాలని, బస్టాండ్, రైల్వేస్టేషన్, తదితర రద్దీ ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించాలని కోరారు. ఇకపై జనసంచారం ఉండే ప్రాంతాల్లో పిక్ పాకెటింగ్, బైకులు, సెల్‌ఫోన్ల చోరీలు జరిగితే బీజేపీ ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ ముందు బైఠాయిస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్‌కు ఎస్ఎఫ్ఐ మద్దతు

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థు లకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, పై చదువులు చదువుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, అధికారంలోకి వస్తే ఒకేసారి అన్ని బిల్లులు చెల్లిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు విద్యా ర్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజ మాన్యాలు వారి సిబ్బందికి జీతాలు చెల్లించడంలో, కళాశాల భవనాలకు అద్దెలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రైవేటు కళాశాలల యాజ మాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఫైల్

## హజ్రత్ పీర్ గయాబ్ షా 175వ ఉర్సు ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) :** కొలిచిన భక్తులకు కొంగు బంగారంలా మారి భక్తుల కోర్కెలు తీర్చుతూ ఆధ్యాత్మిక చింతనతో సర్వ మానవాళికి మోక్షం ప్రసాదించిన హజరత్ సయ్యద్ అబ్బాస్ షా ఖాద్రీ చిస్తీ ఉర్సియాద్ పీర్ గయాబ్‌షా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు మహ్మద్ ఖాజాపాష (కేపీ), కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఎం.డి. ఖాదర్ గోరిలు పిలుపునిచ్చారు. 175వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం నిర్వాహకులు మహ్మద్ అన్వర్ పాషా ఖాద్రీ, దర్గా సజ్జదే నశీన్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్, ఖాదర్‌గోరీలు మాట్లాడుతూ 700 ఏళ్ల చరిత్ర గల ఈ దర్గాలో ఎన్నో మహిమలు ఉన్నాయని, పూర్వం 700 ఏళ్ల క్రితం హజ్రత్ ఎందరో భక్తులకు దర్శనమిచ్చి వారు కోరుకున్న వరాలు ప్రసాదించిన చరిత్ర ఉందన్నారు. ఇంతటి చరిత్ర ఉన్న ఈ దర్గా అభివృద్ధికి గ్రామస్థులతో పాటు ప్రజలందరు సహకరించాలని కోరారు.

**అక్టోబరు 21న గంధోత్సవం ప్రారంభం**

ఈనెల 21న గంధోత్సవం, 22న దీపారాధన, 23న ఫాతేహా కార్యక్రమాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని దర్గా నిర్వాహకుడు మహ్మద్ అన్వర్ పాషా ఖాద్రి, దర్గా సజ్జదే నశీన్ వెల్లడించారు. గంధోత్సవం రోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్ ఖాద్రీ, మాజీ డైరెక్టర్ సి. చంద్రయ్య, జహంగీర్, ఖదీర్, సల్మాన్, ఉస్మాన్ తదిరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**షాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని షాబాద్ మండల పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.షాబాద్ మండల పరిధిలోని మద్దూర్, తిర్మలాపూర్ గ్రామాల్లో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....చలికాలంలో పశువులు వ్యాధుల బారినపడకుండా ముందస్తుగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని పాడి రైతులకు సూచించారు. గిత్తలు మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. పశువుల పాల ఉత్పత్తితగ్గిపోతుందనని, ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం జరుగుతుందన్నారు.శ్రీనివాస్,కృష్ణమూర్తి, సుధాకర్ ఉన్నారు.

## రాంబల్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) :** లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, షాద్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు రాంబల్ నాయక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ రాంబల్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినట్లు రాంబల్ నాయక్ పేర్కొన్నారు.

## ఈ నెల17న దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్టాపన

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) :** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప దేవాలయంలో ఈనెల 17న ఉదయం 7.10 గంటలకు శ్రీ దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు లష్కర్ ఆంజనేయులు, రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్యలు మంగళవారం విడుదల చేసిన ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 16న ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, జలాదివాసము, గణపతి, రుద్రహోమాలు, ధాన్యాదివాసము ఉంటాయని, అదేవిధంగా 17వ తేదీన దక్షిణామూర్తి యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన, నేత్రోన్మిలనం, మహాబలి, జయాదిహోమం, పూర్ణాహుతి ఆశీర్వచనములు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరార్డి.

## పదవి విరమణ పొందిన అటెండర్ షరీఫ్‌కు బీజేపీ నేత సన్మానం



ఎండీ. షరీఫ్‌కు శాలువా కప్పి సత్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 15,ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన ఎండీ. షరీఫ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి మంగళవారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా నిత్యం తరగని ఉత్సాహంతో పనిచేస్తూ కార్యాలయానికి సమస్యలతో వచ్చే ప్రజానీకానికి అధికారులకు ప్రజాప్రతినిధులకు మధ్యన వారధిగా ఉండి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఉద్యోగ విరమణ అనేది వయస్సుకు కాదని అన్నారు. తన శేష

## భారీ వర్షాలకు నేలకొరిగిన వరి పంట

**ఆందోళన చెందుతున్న అన్నదాతలు**



మంబాపూర్‌లో నేలకొరిగిన వరి పంట

**పెద్దేముల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరి పంట నేలకొరిగింది. వరి పంట పిలకలు పెడుతున్న సమయం లోభారీ వర్షాలు కురవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, జనగాం, రుక్మాపూర్ తదితర గ్రామాలలోసోమవారం కురిసిన భారీ వర్షానికి వరి పంట నేలకొరిగింది. అక్కడక్కడ వరి పంట పొట్టకొచ్చేదశలో,పిలకలు పెడుతున్న దశలో ఉండగా భారీ వర్షాలుంతులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పంట చేతుకొస్తున్న దశలో వరి పంట నేలకొరగడంతో రైతులలో కలవరం మొదలైంది.ఓ పక్క ప్రభుత్వం నుంచి రావలసిన రైతు భరోసా రాక, మరో పక్క వ్యాపారుల దగ్గర వడ్డికి పెట్టుబడి తెచ్చామని, వాటిని ఏలాతీర్చాలో తెలియక సతమతమవుతున్నామని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మంబాపూర్‌లో రాజవర్ధన్‌రెడ్డి అనే రైతు 5 ఎకరాలలో వరి పంటను సాగుచేస్తున్నారు.భారీ వర్షానికి రెండు ఎకరాల వరి పంట నేల కొరిగిందని, తెచ్చిన అప్పు ఏలా కట్టాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు.పంట నష్టపోయినరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.